## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.21.08-2018.**

# <u>ఆర్.టి.సి బస్సును అజాగ్రత్తగా నడిపి బైకును డీకొట్టిన కేసులో బస్సు డ్రైవర్‌కు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.349/2018 సెక్షన్ 337 ఐ.పి.సి** కేసులో నిందితుడు అయిన విజయవాడ, ప్రసాదం పాడుకు చెందిన కొణతం వెంకటేశ్వర రావు(55)కు ది.21.08.2018న 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పున్నందున నిందితునికి రూ.500/- జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, వాంబేకాలనీకి చెందిన నవ్వుల జోసఫ్ తమ్మి(20) తనకు ఉన్నటువంటి ఎపి16సిఎఫ్5473 నెంబరు గల బైకుపై ది.09.07.2018వ తేది రాత్రి 10.00 గంటల సమయంలో నక్కల రోడ్డులోని సురేష్ స్పెషాలిటీ హాస్పటల్‌కు తన బైకుపై వెళ్ళుతుండగా మార్గమధ్యలో సింగ్ నగర్ డాబా కొట్టుల సెంటర్ వద్దకు వచ్చు సరికి తనకు ఎదురుగా వస్తున్న ఎపి11జెడ్6860 నెంబరు గల ఆర్.టి.సి బస్సు రూట్ నెంబర్-48ను నడుపుతున్న పై నిందితుడు అతి వేగంగా అజాగ్రత్తగా నడిపి బైకును డీకొట్టగా బైకుపై వెళ్ళుతున్న జోసఫ్ తమ్మి క్రింద పడి తలకు రక్తపుగాయం అవ్వడం జరిగింది. ఈ క్రమంలో నవ్వుల జోసఫ్ తమ్మి(20) ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ హెచ్.సి శ్రీ కృష్ణ గారు కేసు నమోదు చేయగా ఎస్.ఐ శ్రీ కె.శ్రీనివాస్ గారు దార్యప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, ప్రసాదం పాడుకు చెందిన కొణతం వెంకటేశ్వర రావు(55)పై కేసు నిరూపించ బడటంతో, 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జానకీరామయ్య గారు, ఈ రోజు అనగా ది.21.08.2018న నిందితునకు రూ.500/- జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---